W W W.EPAPER.MAHADAILY.COM

మహా పత్రిక

22-2-2026

వరంగల్







## ఘనంగా సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవం



సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి సందర్భంగా వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం రోళ్ళకల్ తండా లో నిర్వహించిన సంత్ సేవా లాల్ మహారాజ్ జయంతి ముగింపు ఉత్సవాలకు ముఖ్య అతిథిగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాల్గొన్నా రు. తొలుత ఎమ్మెల్యేకు బంజార సోదరులు సంప్రదాయ తలపాగను దుస్తులను ధరింపజేసి శాలువాలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు.

05

# వేసవిలో జాగ్రత్త

## డ్రింకింగ్ వాటర్‌పై వరంగల్ కలెక్టర్ సత్యశారద కీలక సమావేశం

### నీటి నిల్వలపై అధికారులకు పూర్తి అవగాహన ఉండాలి

### ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తాగునీటి సరఫరా జరగాలి

### ముందస్తు ప్రణాళిక.. వ్యూహంతోనే సమస్య దూరం



రానున్న వేసవి కాలానికి అనుగుణంగా జిల్లాలో తాగునీటి సరఫరాలో సమస్యలు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో శనివారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధ్యక్షతన, పంచాయతీరాజ్ శాఖ, మిషన్ భగీరథ అధికారులతో కలిసి జిల్లా తాగునీటి వేసవి ప్రణాళికపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మిషన్ భగీరథ, ఆర్ డబ్ల్యుఎస్ ఇంజినీర్లు, ఎంపీడీఓలు, ఎంపీఓలతో సరఫరాపై క్షేత్రస్థాయిలో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రానున్న వేసవిలో జిల్లాలోని 698 హ్యాబిటేషన్లలో నివసిస్తున్న 1,16,934 కుటుంబాలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తాగునీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

## సమిష్టిగా పని చేయాలి

ప్రస్తుత వేసవి దృష్ట్యా మున్సిపల్ కమిషనర్లు, మిషన్ భగీరథ, ఆర్డబ్ల్యుఎస్ అధికారులు, ఎంపీడీఓలు సమిష్టిగా పని చేయాలని తెలిపారు. జిల్లాలోని అన్ని గ్రామాల్లో ఏర్పాటుచేసిన మంచినీటి పారిశుద్ధ్య కమిటీల ద్వారా నీటి సరఫరా వ్యవస్థను నిశితంగా పరిశీలించాలని సూచించారు. మండలాల ఎంపీఓలు, మిషన్ భగీరథ ఏఈలు మండల స్థాయి బృందాలుగా ఏర్పడి, సర్పంచ్లు, గ్రామ సెక్రటరీలతో కలిసి నిర్వహించిన స్పెషల్ డ్రైవ్లో గుర్తించి సమస్యలను ప్రణాళికబద్ధంగా పరిష్కరిం చాలని తెలిపారు.

మహా వరంగల్ బ్యూరో

04



05

## నిరుపేదలకు చిరు వ్యాపారాలే ఉపాధి

పేద మధ్యతరగతి కుటుంబాలకు చిరు వ్యాపారాలే ఉపాధిగా జీవిస్తున్నారని వారికి అండగా నిలవాలనే ఉద్దేశంతో వరంగల్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు ఎన్ఈసిసి ద్వారా ఎగ్ కార్ట్స్‌ను ప్రజలకు అందిస్తున్నారు.



03

## తొర్రూర్‌లో నైతికంగా గెలిచింది బిఆర్ఎస్‌నే

ఇటీవల జరిగిన మున్సిపాలిటీ ఎన్నికలలో తొర్రూరు మున్సిపాలిటీలో నైతికంగా గెలిచింది బిఆర్ఎస్ పార్టీ నేనని , మెజార్టీ సీట్లు 9 కౌన్సిల ర్లను తాము గెలుచుకున్నామని 7 సీట్లు గెలిచిన కాంగ్రెస్ పార్టీ చైర్మన్ పదవి చేజిక్కించుకున్నారని ఇక్కడ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని మాజీ మంత్రి కన్నీరు హరీష్ రావు ధ్వజమెత్తారు.



05

## చెత్తను బల్దియా ట్రాక్టర్‌లకు అందజేయాలి

దుకాణదారులు చెత్తను బహిరంగ ప్రదేశాలలో అలాగే రోడ్ల పైన పారేయ కుండా బల్దియాకు చెందిన చెత్త తరలింపు ట్రాక్టర్‌లకు అందజేయాలని అదేవిధంగా చెత్త సేకరణ కూడా రోజు క్రమం తప్పకుండా అధికారుల పర్యవేక్షణలో సిబ్బంది చెత్తను సేకరించాలని నగర మేయర్ గుండు సుధారాణి సూచించారు.



## శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న ఆర్టిఐ కమిషనర్

**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానాన్ని శనివారం ఉదయం తెలంగాణా రాష్ట్ర ఆర్టిఐ కమీషనర్ శ్రీనివాసరావు కుటుంబ సమేతంగా ఆలయాన్ని సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన ఆర్.టి.ఐ కమీషనర్ కు ఆలయ అధికారులు, అర్చకులు ఘన స్వాగతం పలికారు. ముందుగా ఆదిశంకరాచార్యులు, వల్లభ గణపతిని దర్శించిన అనంతరం ఆలయంలోకి ప్రవేశించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. పూజానంతరం ఆలయ స్నపన మండపంలో అర్చకులు, వేదపండితులు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేయడం జరిగిందని ఆలయ కార్యనిర్వహణాధికారి సహాయ కమీషనర్ రామల సునీత తెలిపారు.

## పలు కార్యక్రమాలకు హాజరైన డాక్టర్ కాళీ ప్రసాద్ రావు



**మహా వరంగల్ బ్యూరో:** భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంటా రవికుమార్ నూతన గృహప్రవేశం కార్యక్రమం లో బిజెపి రాష్ట్ర నాయకులు పరకాల నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు పాల్గొని వారిని శాలువాతో సన్మానించి ఆత్మీయ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం.మాజీ శాసనసభ్యులు వన్నాల శ్రీరాములు సతీమణి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వన్నాల వెంకటరమణ మాతృమూర్తి వన్నాల విజయలక్ష్మి ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ పి జయంతి లాల్, పట్టణ ప్రధాన కార్యదర్శులు సంఘ పురుషోత్తం పాలకుర్తి తిరుపతి, 12వ వార్డ్ కౌన్సిలర్ ఆకుల లావణ్య శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

### పాల్గొన్న మంత్రి కొండా సురేఖ, మేయర్





**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ నగరం 19వ డివిజన్ కాశీబుగ్గలో సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తో కలిసి నగర మేయర్ గుండు సుధారాణి హాజరై సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం మంత్రి కొండా సురేఖ బంజారా దుస్తులు ధరించి మహిళలతో కలిసి నృత్యం చేశారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ, సద్గురు సేవాలాల్ మహారాజ్ బోధనలు సమాజానికి శాంతి, సేవ, సమానత్వ మార్గాన్ని చూపాయని పేర్కొన్నారు. ముఖ్యంగా బంజారా సమాజ ఆత్మగౌరవం, సంస్కృతి పరిరక్షణలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. యువత ఆయన ఆశయాలను అనుసరించి విద్య, క్రమశిక్షణ, సేవా భావంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని భూక్య మోతీలాల్ బంజారా చైర్మన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ వేడుకల్లో వరంగల్ సబ్ డివిజన్ ఏఎస్పి శుభమ్ ప్రకాష్ , ట్రైనీ ఐపీఎస్ మనీషా, స్థానిక ప్రజాప్రతినిధులు, బంజారా సంఘ నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# పండ్లతో ఆరోగ్యానికి ఎంతో మేలు

### మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ కుమార్




**తొర్రూరు మహా:** నిత్యజీవితంలో ఆహారంలో భాగంగా పండ్లను చేసుకుంటే ఆరోగ్యకరమైన జీవితం జీవించవచ్చునని మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ కుమార్ అన్నారు. డివిజన్ కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ లో శనివారం ఫ్రూట్స్ డే నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ అనుమాండ్ల దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులు 102 రకాల పండ్లను ప్రదర్శించారు. ఏ పండులో ఏ ప్రయోజనం దాగి ఉందో చార్టుల రూపంలో విద్యార్థులు వివరించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ సోమ రజిని రాజశేఖర్ తో కలిసి చైర్మన్ శ్రావణ్ మాట్లాడుతూ..నేటితరం యువత ఆరోగ్యకరమైన ఆహారానికి దూరమవుతున్నారని బయటి ఆహార పదార్థాలు, జింక్ ఫుడ్ కు బానిస అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రోజు పండ్లను భాగంగా చేసుకుంటే ఆరోగ్యం పదిలంగా ఉంటుందన్నారు. ప్రకృతి మనకు ప్రసాదించిన అపురూప వరం పండ్లు అని, నిత్యం పండ్లు తీసుకోవడం వల్ల విటమిన్లు ఖనిజాలు పీచు పదార్థాలు లభించి గుండె జబ్బులు క్యాన్సర్ వంటి వ్యాధులు దరిచేరవన్నారు. ప్రతి సీజన్లో దొరికే పండ్లను తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు.అనంతరం నూతన చైర్మన్, వైస్ చైర్మన్ లను పాఠశాల యాజమాన్యం సత్కరించారు.

ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు నాగిరెడ్డి, సంపత్, సునీత, ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు,ఇమ్మడి రాంబాబు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# తొర్రూర్‌లో నైతికంగా గెలిచింది బిఆర్ఎస్‌నే

## కార్యకర్తలను ఇబ్బంది పెట్టిన పోలీసులను విడిచిపెట్టం.. చైర్మన్ పదవి చేజార్చుకోం: హరీష్ రావు

**తొర్రూర్ మహా:** ఇటీవల జరిగిన మున్సిపాలిటీ ఎన్నికలలో తొర్రూరు మున్సిపాలిటీలో నైతికంగా గెలిచింది బిఆర్ఎస్ పార్టీ నేనని , మెజార్టీ సీట్లు 9 కౌన్సిల ర్లను తాము గెలుచుకున్నామని 7 సీట్లు గెలిచిన కాంగ్రెస్ పార్టీ చైర్మన్ పదవి చేజిక్కించుకున్నారని ఇక్కడ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని మాజీ మంత్రి కన్నీరు హరీష్ రావు ధ్వజమెత్తారు. శుక్రవారం రాత్రి పట్టణంలోని బా.రా.స క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు బి.ఆర్.ఎస్ పట్టణ అధ్యక్షుడు బిందు శ్రీను ఆధ్వర్యంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు విలేకరుల సమావేశంలో ఇటీవల బిఆర్ఎస్ పార్టీలో గెలిచిన 9 మంది కౌన్సిలర్ లకు హరీష్ రావు విజయోత్సవ శుభాకాంక్షలు తెలిపారు . అనంతరం ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల్లో న్యాయబద్ధంగా ప్రజా తీర్పు గెలిచిందని, ప్రజలు బిఆర్ఎస్ పార్టీ కి పట్టం గట్టారని , ఎంపీ కడియం కావ్య ఎక్స్ అఫీషియో ఓటు హక్కును ఉపయోగించిన, వారు అదే రోజు చైర్మెన్ ఎన్నిక చేయాలని కాగా ఆ రోజు చేయకుండా మరుసటి రోజు చేయడం అప్రజాస్వామికం అని అన్నారు. మేము ఎట్టి



పరిస్థితుల్లో ఈ చైర్మెన్ ఎన్నిక పై కోర్టును ఆశ్రయించి కొట్లాడి మరల బిఆర్ఎస్ చైర్మెన్ ను తెచ్చుకుంటామని పార్టీ శ్రేణులకు హామీ ఇచ్చారు. తొర్రూరు లో 1400 మంది పోలీసు లను పెట్టీ చైర్మెన్ ఎన్నిక ను చేయడం చరిత్రలోను తొర్రూరు ప్రజలు ఎప్పుడు చూడలేదని రైతులకు రైతుబంధు ఇవ్వడం చేతకాదు గానీ పోలీసులను అడ్డం పెట్టుకొని రాజ్యం ఏలడం మాత్రం చేతనవుతుందని మండిపడ్డారు. కాంగ్రెస్ క్యాబినెట్ లో మంత్రులకు సహచర మంత్రులకు సరియైన అనుబంధం లేదని , మేడారం టెండర్ లో మంత్రుల సమన్వయ లోపం బయట పడిందని , దేవాదాయ శాఖ మంత్రి కి వచ్చిన టెండర్ ను పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దక్కించు కోవడం ప్రజలందరూ గమనించారని , మేడారం లో ప్రజలు మంత్రి కాన్వాయ్ అద్దాలను పగల గొట్టారనీ ఇలాంటి చర్యలు ఖండిస్తున్నామన్నారు. కాంగ్రెస్ పాలనను, అభివృద్ధి, కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలను చూసి ప్రజలే వ్యతిరేకిస్తున్నారు. రాబోయే రోజుల్లో బి.ఆర్. ఎస్ కు పట్టం కట్టడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. కెసిఆర్ కాళ్లు మొక్కి అయిన సరే మమ్మల్ని మా కార్యకర్తలను ఇబ్బంది పెట్టిన ప్రతి పోలీస్ పై చర్యలు తప్పవన్నారు. ప్రభుత్వ పాలన అనైతిక చర్యలను ప్రజలు వ్యతిరేకిస్తున్నారని మా బాల్క సుమన్ పై ఎస్సీ ఎస్టీ కేసులు పెట్టడం ఎంతవరకు న్యాయం అని ప్రశ్నించారు. కార్యకర్తలు అందరికీ నేను చెప్పేది ఒక్కటే రాబోయే ఎన్నికల్లో బి.ఆర్.ఎస్ తప్పకుండా గెలుస్తుందని మరల కెసిఆర్ ప్రభుత్వమే వస్తుందని మీరెవరు అధైర్య పడకండి మీకు అండగా మేమున్నాం అని భరోసా ఇచ్చారు. తొర్రూర్ మున్సిపాలిటీలో బిఆర్ఎస్ పార్టీ నుండిగెలిచిన 09 మంది కౌన్సిలర్లకు హరీష్ రావు సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే లు పెద్ది సుదర్శన్ రెడ్డి, వినయ్ భాస్కర్, రాకేష్ రెడ్డి ,శంకర్ నాయక్, మరి యాదవ రెడ్డి మాజీ జెడ్పీటీసీ మంగళంపల్లి శ్రీనివాస్, బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు రామిని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీనివాస్, సీనియర్ నాయకులు కర్నె సోమయ్య ముద్దసాని వెంకటేశ్వర్లు జై సింగ్ ,కల్వ కొలను ప్రవీణ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య సేవల్లో నిర్లక్ష్యం వహించవద్దు

## అవసరమైన ఔషధాలు అందుబాటులో ఉండాలి.. వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద









**మహా వరంగల్ బ్యూరో:** రోగులకు మెరుగైన, నాణ్యమైన వైద్యసేవలు అందించడంలో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. శనివారం వరంగల్ జిల్లాలోని నల్లబెల్లి మండలం మేడిపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి అక్కడి వైద్యసేవల అమలును సమగ్రంగా పరిశీలించారు. సిబ్బంది హాజరు రిజిస్టర్‌ను తనిఖీ చేసి, విధుల్లో నిర్లక్ష్యం వహించకుండా సమయపాలన పాటించాలని సూచించారు. ఫార్మసీ విభాగంలో అందుబాటులో ఉన్న మందుల నిల్వలను పరిశీలించి, అవసరమైన ఔషధాలు ఎల్లప్పుడూ సమృద్ధిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే ల్యాబ్‌లో నిర్వహిస్తున్న పరీక్షల వివరాలు తెలుసుకొని, రోగులకు తక్షణ నిర్ధారణ సేవలు అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. మారుమూల గ్రామాలకు చెందిన ప్రజలు ఈ ఆరోగ్య కేంద్రంపై ఆధారపడుతున్నందున, సిబ్బంది అంకితభావంతో పనిచేసి ప్రతి రోగికి సానుభూతితో సేవలందించాలని కలెక్టర్ తెలిపారు.ఈ సందర్భంగా పీహెచ్‌సీ పరిధిలోని రాంపూర్ గ్రామంలోని సబ్‌సెంటర్‌ను కూడా పరిశీలించి, అక్కడి మౌలిక సదుపాయాలు, సేవల అమలు పరిస్థితిని సమీక్షించారు. గర్భిణీ స్త్రీలు, చిన్నారులు వృద్ధులకు ప్రత్యేక శ్రద్ధ చూపించాలని, తల్లీబిడ్డల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న ఆరోగ్య పథకాల ప్రయోజనాలు గ్రామీణ ప్రజలకు సమర్థవంతంగా చేరేలా వైద్య సిబ్బంది కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్య సిబ్బంది మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రసాయన ఎరువులను మోతాదులోనే వాడాలి



ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, వరంగల్ జిల్లా కలెక్టర్

**మహా వరంగల్ బ్యూరో:** రసాయన ఎరువులను తగు మోతాదులోనే వాడాలని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి రైతులకు సూచించారు. శనివారం నల్లబెల్లి మండలం కొండాయిలపల్లి గ్రామంలో మిర్చి రైతులకు ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో కలెక్టర్ సత్య శారద తో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ రసాయన ఎరువుల వాడకం తగ్గించాలని, లేదంటే భూసారం దెబ్బతిని పంటలు పండే పరిస్థితి ఉండదన్నారు.మిర్చి సాగు చేసిన రైతులు కోత అనంతరం మార్కెట్ తీసుకువచ్చేటప్పుడు తేమ లేకుండా చూసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వరంగల్ వ్యవసాయ మార్కెట్ కు రైతులు మిరప తీసుకువచ్చేటప్పుడు శాస్త్రవేత్తలు సూచించిన విధంగా నాణ్యమైన సరుకును తీసుకు వచ్చినట్లయితే మార్కెట్లో మంచి ధర పలకడానికి, రకాల వారీగా ధరలను కూడా ఎలక్ట్రానిక్ బోర్డుల పైన డిస్ప్లే అయ్యే విధంగా ఏర్పాటు చేస్తారని అన్నారు. రైతులు ధర విషయంలో ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని నాణ్యమైనటువంటి మిర్చిని మార్కెట్ కి తీసుకురావాల్సిందిగా కోరారు. ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త డాక్టర్ రాజకుమార్ మాట్లాడుతూ విదేశాలకు ఎగుమతి చేయడానికి పాటించవలసిన నాణ్యత ప్రమాణాల గురించి అలాగే మిర్చి ఆరబెట్టేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు అధిక దిగుబడికి రైతులు పాటించవలసిన మేలైన సమగ్ర యాజమాన్య పద్ధతుల గురించి వివరించడం జరిగింది. అదేవిధంగా జిల్లా యంత్రాంగం మార్కెటింగ్ శాఖ ఉద్యాన శాఖ మరియు వ్యవసాయ శాఖ సంయుక్తంగా రైతులు మిర్చిని మార్కెట్లకు తీసుకువచ్చే ముందు సూచనలు పాటించవలసిందిగా కోరనైనది. నాణ్యత ప్రమాణాలను దృష్టిలో ఉంచుకొని మిర్చి బస్తాలను 49 కిలోల లోపు భర్తీ తీసుకు రాగలరు. తేమతో కూడిన మిర్చిని అమ్మకమునకు మార్కెట్కు తీసుకువచ్చినట్లైతే అట్టిమిర్చి రంగు మారి కాయ నాణ్యత లోపిస్తుందని వ్యాపారస్తులు అట్టి మిర్చి కొనుగోలు చేయడానికి నిరాశ వ్యక్తం చేస్తున్నందున అటువంటి మిర్చి సరైన ధర రాక రైతుని ఇబ్బంది పడే అవకాశం ఉన్నందున మిర్చిలో తేమశాతం 10 నుండి 12 శాతం ఉండే విధంగా చూసుకుని తీసుకురావాలి. మీ యొక్క మిర్చి నుండి తాలు మిర్చిని మరియు పండు కాయ వేరు చూసి తీసుకొచ్చినట్లైతే మార్కెట్లో పోటీ ధర పొందవచ్చు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ ఎరూకల స్వప్న ,జిల్లా వ్యవసాయ అధికారులు అనురాధ, అగ్రికల్చర్ ఆఫీసర్, జిల్లా ఉద్యాన అధికారి శ్రీనివాసరావు జిల్లా మార్కెట్ ఆఫీసర్ సురేఖ ,ఛాంబర్ ఆఫ్ కామర్స్ రవీందర్ రెడ్డి మార్కెట్ కమిటీ సభ్యులు ,మండల పరిషత్ ఆఫీసర్ శ్రీనివాసరావు, తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ రాజకుమార్, డివిజన్ అగ్రికల్చర్ ఆఫీసర్ దామోదర రెడ్డి ఉద్యాన అధికారి టెక్నికల్ సి రాకేష్, ఉద్యాన అధికారిని జ్యోతి , అగ్రికల్చర్ ఆఫీసర్ రజిత, రైతులు పాల్గొన్నారు.




# వేసవిలో.. జాగ్రత్త

## ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తాగునీటి సరఫరా జరగాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**మహా వరంగల్ బ్యూరో:** రానున్న వేసవి కాలానికి అనుగుణంగా జిల్లాలో తాగునీటి సరఫరాలో సమస్యలు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో శనివారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధ్యక్షతన, పంచాయతీరాజ్ శాఖ, మిషన్ భగీరథ అధికారులతో కలిసి జిల్లా తాగునీటి వేసవి ప్రణాళికపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మిషన్ భగీరథ, ఆర్ డబ్ల్యుఎస్ ఇంజినీర్లు, ఎంపీడీఓలు, ఎంపీఓలతో సరఫరా పై క్షేత్రస్థాయిలో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రానున్న వేసవిలో జిల్లాలోని 698 హ్యాబిటేషన్లలో నివసిస్తున్న 1,16,934 కుటుంబాలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తాగునీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నల్లా కనెక్షన్లు లేని 1784 గృహాలకు వెంటనే కనెక్షన్లకు చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఒక్కో ఇంటికి రోజుకు 100 లీటర్లు, పట్టణ ప్రాంతాల్లో ఒక్కో ఇంటికి రోజుకు 150 లీటర్ల తాగునీరు సరఫరా చేసేలా ప్రణాళిక అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఉన్న 902 తాగునీటి ట్యాంకులను శుభ్రం చేయాలని తెలిపారు. తాగునీటి సరఫరా పర్యవేక్షణ అంశం అత్యంత కీలకమైనదని, క్షేత్రస్థాయిలో ప్రతి రోజూ పకడ్బందీగా జరగాలని సూచించారు. ఎక్కడైనా నీటి ఎద్దడి తలెత్తిన వెంటనే యుద్ధప్రాతిపదికన ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని, అవసరమైన చోట చేతిపంపులు, బోరు మోటార్లు, పైప్లైన్ మరమ్మతులు సకాలంలోపూర్తి చేయాలని తెలిపారు. అవసరమైతే ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేపట్టాలని సూచించారు. మున్సిపల్ కార్యాలయాలు, వాటర్ వర్క్స్, గ్రామ పంచాయతీల పరిధిలో టోల్ ఫ్రీ, కాల్ సెంటర్ నెంబర్లు ప్రజలకు తెలిసేలా ఏర్పాటు చేయాలని, మండలాల పరిధిలో ఉన్న నీటి నిల్వలపై అధికారులకు పూర్తి అవగాహన ఉండాలని పేర్కొన్నారు. మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు క్షేత్రస్థాయిలో నీటి సరఫరాను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. మిషన్ భగీరథ ద్వారా నిర్ణీత పరిమాణంలో నీరు సరఫరా అవుతోందో లేదో మండల అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు నిర్ధారించుకోవాలని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పని చేస్తూ ఈ వేసవిలో ఏ ఒక్క నివాస ప్రాంతంలోనూ నీటి సమస్య తలెత్తకుండా నిబద్ధతతో పని చేయాలని సూచించారు. జిల్లా స్థాయి అధికారులు మారుమూల గ్రామాలను సందర్శించి వాస్తవ పరిస్థితిని తెలుసుకోవాలని ఆదేశించారు. ప్రస్తుత వేసవి దృష్ట్యా మున్సిపల్ కమిషనర్లు, మిషన్ భగీరథ, ఆర్డబ్ల్యుఎస్ అధికారులు, ఎంపీడీఓలు సమిష్టిగా పని చేయాలని తెలిపారు. జిల్లాలోని అన్ని గ్రామాల్లో ఏర్పాటుచేసిన మంచినీటి పారిశుద్ధ్య కమిటీల ద్వారా నీటి సరఫరా వ్యవస్థను నిశితంగా పరిశీలించాలని సూచించారు. మండలాల ఎంపీఓలు, మిషన్ భగీరథ ఏఈలు మండల స్థాయి బృందాలుగా ఏర్పడి, సర్పంచ్లు, గ్రామ సెక్రటరీలతో కలిసి నిర్వహించిన స్పెషల్ డ్రైవ్లో గుర్తించి సమస్యలను ప్రణాళికబద్ధంగా పరిష్కరించాలని తెలిపారు. ఈ సమావేశంలో జెడ్పి సీఈఓ రామ్ రెడ్డి, డిపిఓ కల్పన, మిషన్ భగీరథ ఈఈ నిర్మల మిషన్ భగీరథ ఈఈ గ్రిడ్ సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవం

## సమానత్వం కోసం పోరాడిన మహనీయుడు సంత్ సేవాలాల్

## వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు







**మహా వరంగల్ బ్యూరో:** సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 287 వ జయంతి సందర్భంగా వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం రోళ్ళకల్ తండా లో నిర్వహించిన సంత్ సేవా లాల్ మహారాజ్ జయంతి ముగింపు ఉత్సవాలకు ముఖ్య అతిథిగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. తొలుత ఎమ్మెల్యేకు బంజార సోదరులు సంప్రదాయ తలపాగను దుస్తులను ధరింపజేసి శాలువాలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. అనంతరం సంత్ శ్రీ సేవా మహారాజ్ గుడి నిర్మాణం కోసం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే పర్వతగిరి మండల పరిధిలోని సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ సంత్ సేవాలాల్ మహారాజ్ సమానత్వం కోసం నిస్వార్థంగా పోరాటం చేస్తూ తన జీవితాంతం నిత్యం బంజారాల కోసమే పనిచేస్తూ వారి సంక్షేమానికి, హక్కుల సాధనకు కృషి చేశారని, లంబాడా సోదరులు భూమిని సేద్యం చేసుకుంటా భూమిపై ఆధారపడి బతుకుతారని, లంబాడ కులస్తుల సంక్షేమానికి కాంగ్రెస్ పెద్దపీట వేస్తుందని, గతంలో ఇందిరాగాంధీ లంబాడీలను ఎస్టీ జాబితాలో చేర్చాలని గుర్తు చేశారు. గిరిజన సోదర, సోదరీమణుల సహకారంతోనే తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటయిందని, వర్ధన్నపేట ఎమ్మెల్యేగా నా గెలుపులో లంబాడ సోదరులది కీలకపాత్ర అని, మొన్న జరిగిన వర్ధన్నపేట మున్సిపల్ ఎన్నికల్లోను తండాల్లోని మూడు వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులని ప్రజలు గెలిపించారని అన్నారు. కొంత సేవాలాల్ మహారాజ్ యొక్క జీవిత చరిత్ర, గొప్పతనాన్ని భవిష్యత్తు తరాలకు చాటిచెప్పాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, వారు చూపిన బాటలో నడుస్తూ వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరం కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. సేవాలాల్ మందిరం ఏర్పాటు కోసం భూమి, మందిరాన్ని ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చిన దాతలను వర్ధన్నపేట ఎమ్మెల్యే అభినందించారు. చదువు మన తలరాతను మారుస్తుందని, విద్యార్థులు చిన్ననాటి నుంచే చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ కష్టపడి చదివి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని, లంబాడ సోదరులకు అనునిత్యం అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, లంబాడ సోదరులకు రాజకీయంగా ప్రాతినిధ్యం కల్పించేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటూ ముందుకు వెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ దేవి మంగ్య నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, సర్పంచులు తొర్రి పద్మ, గాడుదల రవి స్థానిక నాయకులు గిరిజన సోదర సోదరీమణులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక శిక్షణ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి

**హన్మకొండ మహా:** ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఏఐసీసీ ఆదేశాల మేరకు 'సంఘటన్ సృజన్ అభియాన్' ద్వారా నియమితులైన హనుమకొండ జిల్లా నుంచి కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి పాల్గొన్నారు. వికారాబాద్ జిల్లాలోని అనంతగిరి హిల్స్ వద్ద గల హరిత రిసార్ట్స్‌లో శనివారం కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథులుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరై ఈ శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటి అధ్యక్షురాలు వై.ఎస్ షర్మిల, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దుద్దిల్ల శ్రీధర్ బాబు తో పాటు ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన మొత్తం 59 మంది డీసీసీ అధ్యక్షులు (తెలంగాణ నుండి 33, ఏపీ నుండి 26) పాల్గొన్నారు.





# ముల్కనూరులో ఉచిత మెగా వైద్య శిబిరం

## వైద్య శిబిరాన్ని సందర్శించిన హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్





**హన్మకొండ మహా:** రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్క నూర్ లో నిర్వహిస్తున్న ఉచిత మెగా వైద్య శిబిరాన్ని కలెక్టర్ స్నేహ శబరీష్ సందర్శించారు. హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జనగామ ప్రభుత్వ వైద్య కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో భీమదేవరపల్లి మండల ప్రజల కోసం స్థానిక మోడల్ స్కూల్లో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సందర్శించారు. మెగా వైద్య శిబిరంలో ఓపి నమోదు, ,ప్రాథమిక పరీక్షల కౌంటర్లను ,కలెక్టర్ పరిశీలించారు. జనరల్ ఫిజీషియన్ విభాగాలతోపాటు ఎముకలు, శస్త్ర చికిత్స, పిల్లలు, చెవి ముక్కు గొంతు, చర్మవ్యాధి, కంటి, స్త్రీ వైద్య నిపుణులు వైద్య సేవలను , ఈసీజీ తో పాటు ఎక్సరే పరీక్షలు నిర్వహిస్తుండగా కలెక్టర్ సందర్శించి ఆయా విభాగాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఫార్మసీ కౌంటర్ ను కలెక్టర్ సందర్శించి అందుబాటులో ఉన్న మందులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన వైద్య సేవలను అందించాలని వైద్యులకు సూచించారు. అలాగే హాజరైన సర్పంచులను వారి వారి గ్రామాల నుండి ఎంతమంది ఏ సమస్యలతో రావడం జరిగిందో అడిగి తెలుసుకున్నారు. జనగామ వైద్య కళాశాల, జిల్లా ఆసుపత్రి జనగామకు చెందిన (8 )విభాగాల నుండి స్పెషలిస్ట్ వైద్యులు ఉచిత మెగా వైద్య శిబిరంలో పాల్గొని ప్రజలకు వైద్య సేవలు అందించారు. ముల్కనూర్ ,వంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని డాక్టర్లు ఏఎన్ఎంలు, ఆశా లు , మహిళా సమాఖ్య సభ్యులు , గ్రామ కార్యదర్శులు సంబంధిత గ్రామ ప్రజలను గుర్తించి శిబిరానికి పంపించగా వివిధ విభాగాల వైద్యులు పరీక్షించారు. ఈ శిబిరంలో 310 మందికి ఒక్కరికి దాదాపుగా 1800 రూపాయల విలువైన ల్యాబ్ పరీక్షలు చేయడంతో పాటు 5 లక్షల పైగా విలువ చేసే మందులను పంపిణీ చేయడం జరిగింది. డి ఎం హెచ్ ఓ విజ్ఞప్తి మేరకుజిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు మృత్యుంజయ రెడ్డి దాదాపుగా ఒక లక్షరూపాయల విలువైన మందులు అందించడంతో పాటు వివిధ వైద్య సేవలు అందించామని డీఎంహెచ్ఓ డాక్టర్ ఏ అప్పయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ప్రమోద్ రెడ్డి, ఉప సర్పంచ్ కే మమత, రెడ్ క్రాస్ వైస్ చైర్మన్, పెద్ది వెంకటనారాయణ గౌడ్, వంగర సర్పంచ్ గజ్జల సృజన రమేష్, ఎర్రబెల్లి సర్పంచ్ కాలేరు శ్రవణ్ విశ్వనాథ కాలనీ సర్పంచ్ కస్తూరి సుధాకర్, ధర్మారం సర్పంచి గోపగోని తిరుపతి, జిల్లా టీబీ నియంత్రణ అధికారి డాక్టర్ హిమబిందు, స్థానిక తహసిల్దార్ రాజేష్ ఎంపీడీవో వీరేశం ,జనగామ నుండి డాక్టర్ డాక్టర్ సంజీవయ్య, డాక్టర్ హైమావతి డాక్టర్ సుప్రియ ,డాక్టర్ శ్వేత డాక్టర్ మానస్ , డాక్టర్ ఉదయ్. డాక్టర్ సుష్మ డాక్టర్ ప్రశాంత్ ,, డాక్టర్ వర్షిణి, ముల్కనూరు, వంగర ఎల్కతుర్తివైద్యాధికారులు డాక్టర్ స్వప్న ,డాక్టర్ రెహమాన్ ,డాక్టర్ రాజశేఖర్ , డాక్టర్ భార్గవ్ డాక్టర్ సురేష్,, పల్లెదవ ఖానా వైద్యాధికారులు, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ శ్రీ రెహమాన్ ,డెమో వి అశోక్ రెడ్డి , హెచ్ ఈ ఓ లు వరాజేశ్వర్ రెడ్డి మోహన్, అధికారులు పాల్గొన్నారు.

# చెత్త ను బల్దియా ట్రాక్టర్లకు అందజేయాలి

## క్రమం తప్పకుండా చెత్త సేకరణ జరగాలి... నగర మేయర్ గుండు సుధారాణి




**మహా వరంగల్ బ్యూరో:** దుకాణదారులు చెత్త ను బహిరంగ ప్రదేశాలలో అలాగే రోడ్ల పైన పారేయకుండా బల్దియా కు చెందిన చెత్త తరలింపు ట్రాక్టర్ లకు అందజేయాలని అదేవిధంగా చెత్త సేకరణ కూడా రోజు క్రమం తప్పకుండా అధికారుల పర్యవేక్షణలో సిబ్బంది చెత్తను సేకరించాలని నగర మేయర్ గుండు సుధారాణి సూచించారు. వరంగల్ పరిధి ఎం జీ ఏం సమీపంలో గల వార్త ఆఫీస్ గల్లి, బీట్ బజార్ ప్రాంతాలలో శనివారం మేయర్ క్షేత్రస్థాయిలో డ్రైన్ క్లీనింగ్ ను పరిశీలించి సమర్థవంతంగా చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా మేయర్ స్థానిక వ్యాపారులతో మాట్లాడుతూ దుకాణ దారులు చెత్తను డ్రైన్ లలో వేయకుండా అక్కడకు వచ్చే బల్దియా చెత్త తరలింపు ట్రాక్టర్లకు మాత్రమే అందజేయాలని ఇందుకోసం ప్రతి దుకాణదారుడు ప్రత్యేకంగా చెత్త డబ్బాను ఏర్పాటు చేసుకొని అందులోనే వేసి తమ వద్దకు వచ్చే ట్రాక్టర్లకు అందజేయాలని యాజమాన్యాలకు అవగాహన కలిగించారు. అనంతరం బీట్ బజార్ ప్రాంతంలో క్షేత్ర స్థాయిలో సందర్శించి ఈ ప్రాంతం లో డ్రైన్ సమీపం లో నీరు నిలిచి ఉండడాన్ని గమనించిన మేయర్ డ్రైన్ ను పరిశీలించి మురికి నీరు నిలిచి ఉండకుండా క్లియర్ చేయాలని, జవాన్ లకు అందజేసిన రిజిస్టర్ లో సూచించిన అంశాల అనుగుణం గా చేపట్టిన చర్యలను నమోదు చేయాలని మేయర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్ఓ డా.రాజేష్ సానిటరీ సూపర్వైజర్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.





# నిరుపేదలకు చిరు వ్యాపారాలే ఉపాధి

## వారికి అండగా నిలుస్తున్న ఎర్రబెల్లి ప్రదీప్ రావు

**మహా వరంగల్ బ్యూరో:** పేద మధ్యతరగతి కుటుంబాలకు చిరు వ్యాపారాలే ఉపాధిగా జీవిస్తున్నారని వారికి అండగా నిలవాలనే ఉద్దేశంతో వరంగల్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు ఎన్ఈసిసి ద్వారా ఎగ్ కార్ట్స్ ను ప్రజలకు అందిస్తున్నారు. ఈ సందర్భంగా వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని కాశిబుగ్గ ప్రాంతంలో ఎన్ఈసిసి ద్వారా అందించిన ఎగ్ కార్ట్స్ ను ఎర్రబెల్లి ప్రదీప్ రావు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఎర్రబెల్లి వినీత్ రావు ప్రారంభించి యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేత రఘునారెడ్డి, సోషల్ మీడియా ఆర్గనైజర్ సతీష్ పాల్గొన్నారు.



# అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

## వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**హన్మకొండ మహా:** దివంగత మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ హయాంలో నిర్మించిన హనుమకొండ పాలిటెక్నిక్ కళాశాల నేడు నా హయాంలో ప్రత్యేకంగా 28 కోట్ల నిధులను కేటాయించి నూతన భవనాలను నిర్మాణం చేపట్టడం నా అదృష్టంగా భావిస్తున్నానని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శనివారం 11 వ డివిజన్ పరిధిలోని పాలిటెక్నికల్ కళాశాల తో పాటు మున్నూరు కాపు సంఘ భవన నిర్మాణ పనులను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వేగంగా అభివృద్ధి పనులు జరుగుతున్న కళాశాల పనుల పై అధ్యాపకులు,విద్యార్థులు తమ సంతోషాన్ని స్వాగత రూపంలో తెలిపారు.పనులను పరిశీలించిన ఎమ్మెల్యే ఎక్కడ కూడా నాణ్యత ప్రమాణాలు తగ్గకుండా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. కళాశాల భవనంతో పాటుగా మరిన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటు తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. గత వర్షాలకు బాలికల గదులకు నీరు చేరిందని తెలుసుకున్న ఎమ్మెల్యే సంబధిత అధికారులను వివరాలు అడిగి తెలుసు కున్నారు. భవిష్యత్ లో మళ్లీ పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.కళాశాల బాలికలతో మాట్లాడుతూ నేటి సమాజంలో స్త్రీ పురుష బేధాలు లేవని పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని పిలుపునిచ్చారు. ఉత్తమ చదువుకు నేనెప్పుడూ సహకారం అందిస్తానని ఎమ్మెల్యే తెలిపారు.

మున్నూరుకాపు భవనం గ్రౌండ్ లెవల్ పనులు పూర్తైన క్రమంలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిర్మాణం చేపట్టాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఈ వి శ్రీనివాస్ రావు, కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, దేవరకొండ సురేందర్, డివిజన్ అధ్యక్షులు కుమార్ యాదవ్, మున్నూరు కాపు ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.





# జాతి ఐక్యత కోసం పోరాడిన మహనీయుడు సంత్ సేవాలాల్

## వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**హన్మకొండ మహా:** హనుమకొండ జిల్లా గిరిజన భవన్‌లో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలు ప్రభుత్వ లాంఛనాలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ముందుగా కొబ్బరికాయ కొట్టి నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ గొప్ప తాత్వికవేత్త, సామాజిక సంస్కర్త, గోర్ బంజారా జాతి ఐక్యతకు కృషి చేసిన మహనీయుడు అని కొనియాడారు. నాటి హైదరాబాద్ రాజ్యంలో బంజారాల వర్తక వ్యాపారాలకు స్వేచ్ఛ కల్పించాలని, పశువుల మేతకు ఎలాంటి అడ్డంకులు లేకుండా జీవించే హక్కు కల్పించాలని సేవాలాల్ మహారాజ్ కోరిన విషయాన్ని వివరించారు. ఆయన విజ్ఞప్తిపై నిజాం రాజు బంజారా హిల్స్ ప్రాంతాన్ని ఇనాం గా ఇచ్చి, స్వేచ్ఛగా వినియోగించుకునే హక్కు కల్పించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రమేష్ రాథోడ్, జిల్లా అభివృద్ధి అధికారి ప్రేమలత, వి.ఎన్. నాయక్, జై సింగ్ రాథోడ్,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ సంపత్ యాదవ్,డివిజన్ అధ్యక్షులు బంక సతీష్ తదితరులు పాల్గొన్నారు.




